క్లుప్తంగా

కార్మికుల నిరసన

మధిర: పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మధిర సివిల్ సప్లై స్టాక్ గోడౌన్ వద్ద కార్మికులు శనివారం ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు శీలం నరసింహారావు మాట్లాడుతూ.. మధిర సివిల్ సప్లైలో పనిచేసే కార్మికులకు 15వ తారీకు వచ్చినప్పటికీ బిల్లులు చెల్లించకపోవడంతో కార్మికులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పడకంటి మురళి, సంజీవరావు, నాగమల్లేశ్వరరావు, గోపి, నాగరాజు, ఏడుకొండలు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో 'అన్న గోవిందం'

మధిరరూరల్: మధిర పట్టణంలోని వర్తక సంఘంలో వేంచేసి ఉన్న శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తులకు అన్న గోవిందం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రావిరాల సత్య చాణిక్య, కాలం వీరభద్రం తదితరుల ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ అన్నదాన కమిటీ నిర్వాహకులు ప్రారంభించారు. కార్యక్రమంలో కపిలవాయి జగన్మోహన్ రావు, వెచ్చా శ్రీనివాసరావు, ఆంజనేయులు, శశి కుమార్ పాల్గొన్నారు.

ముమ్మాటికీ విద్రోహ దినమే

కొణిజర్ల: సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినం కాదని అది ముమ్మాటికీ విద్రోహ దినమేనని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు షేక్ ఖాసీం అన్నారు. మండలంలోని రామనరసయ్యనగర్‌లో శనివారం రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ విద్రోహ దినం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పఠాన్ ఖాసీం ఖాన్, లచ్చన్న, అశోక్, నాగేశ్వరరావు, వీరు, వెంకన్న పాల్గొన్నారు.

మధిరలో ర్యాలీ

మధిర: ఏపీ మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదని పార్టీలకు అతీతంగా మధిర పట్టణంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక శాంతి థియేటర్ నుంచి వైఎస్ఆర్ చౌరస్తా, రైల్వే ఓవర్ బ్రిడ్జి, మెయిన్ రోడ్డు, అంబేడ్కర్ సెంటర్ మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది.

సమస్యలు పరిష్కరించాలి

సత్తుపల్లిరూరల్: బాయిబాట కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి జేవీఆర్ ఓసీ సీహెచ్‌పీలో ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు కె.ఆల్బర్ట్ ఆధ్వర్యంలో శనివారం ఫిట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. సీహెచ్‌పీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ త్యాగరాజు, కేంద్ర కమిటీ సెక్రటరీ రావి నాగేశ్వరరావు, ఏరియా బ్రాంచ్ సెక్రటరీ జె.రాజేశ్వరరావు, ఓసీ ఫిట్ సెక్రటరీ రామారావు, జీకేఓసీ ఫిట్ సెక్రటరీ ఆర్.శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ కాసర్ల సమ్మయ్య, ట్రెజరర్ గువ్వల శ్రీనివాస్, బాజీ, వెంకన్న పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

మధిర: టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం మధిర డిపో ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఫెడరేషన్ కార్యాలయం వద్ద జరిగిన ఈ వేడుకల్లో ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పద్మావతి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ డిపో కార్యదర్శి వెంకన్న మాట్లాడుతూ.. ఆర్టీసీలో ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆవిర్భావానికి ముందు, ఆవిర్భావం తర్వాత పరిస్థితులు, ఐక్య ఉద్యమాల ఆవశ్యకతను వివరించారు. రీజియన్ నాయకుడు టీసీఎస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వంలో విలీనం చేయడం కంటే ముందు ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇస్మాయిల్, సురేష్, వెంకటలక్ష్మి, లక్ష్మి, కిషోర్ కుమార్, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, సుందర్ రావు నాగుల్ మీరా, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు

సత్తుపల్లిటౌన్: ఈ సీజన్‌లో వ్యాధులు ప్రబలకుండా మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్లు తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కె.సుజాతతో కలిసి కమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంటింటికీ దోమల మందు స్ప్రేయింగ్, మురుగు కాలువల్లో బ్లీచింగ్ చల్లించాలని ఆదేశించారు. వార్డుల్లో చేపట్టాల్సిన పనుల జాబితాను తయారు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఈ సురేష్, వార్డు ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

తల్లాడ: ప్రతీ ఒక్కరు మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని ఎంపీపీ శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండలంలోని అన్నారుగూడెం 7వ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ మీనా కుమారి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దామోదరప్రసాద్, రమేష్, నరసింహారావు, ఏఎన్‌ఎం పద్మావతి పాల్గొన్నారు.



సత్తుపల్లిలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న వినాయక విగ్రహాలు

గణపయ్యలు రెడీ

- ముస్తాబవుతున్న మండపాలు..
- జోరుగా సాగుతున్న అమ్మకాలు
- కొనుగోలు చేసి తీసుకెళ్తున్న భక్తులు
- మట్టి విగ్రహాలవైపు మొగ్గుచూపుతున్న ప్రజలు

సండే స్పెషల్

గణనాథులు కొలువుదీరేందుకు సమయం ఆసన్నమైంది. గణపయ్య విగ్రహాలు ప్రతిష్టించేందుకు మండపాల ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. మార్కెట్‌లో వివిధ ఆకృతుల్లో తయారు చేసిన ప్రతిమలు అమ్మకానికి రెడీగా ఉన్నాయి. కొందరు ఇప్పటికే కొనుగోలు చేసి సిద్ధం చేసుకున్నారు.

సత్తుపల్లిటౌన్: వినాయక నవరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధమైంది. వాడవాడలా బొజ్జగణపయ్యలను కొలువు దీర్చడానికి మండపాలను ఏర్పాటు చేస్తున్నారు. గ్రామాలు, పట్టణాల్లో ఉత్సవ ఏర్పాట్లలో నిర్వాహకులు నిమగ్నమయ్యారు. పిల్లల నుంచి పెద్దల వరకు విగ్రహాలను తెచ్చి కాలనీలలో పూజలు నిర్వహిస్తారు. ఇందుకోసం సత్తుపల్లి పోలీస్‌స్టేషన్ ఎదురుగా రాజస్థానీ కళాకారుల కుటుంబం సుమారు 300లకు పైగా బొజ్జగణపయ్యల విగ్రహాలను సిద్ధం చేశారు. చవితి పందిళ్లల్లో వీటిని పూజించేందుకు పాల్వంచ, కొత్తగూడెం, చింతలపూడి, సత్తుపల్లి ప్రాంతాల నుంచి నిర్వాహకులు వచ్చి విగ్రహాలను తీసుకెళ్తున్నారు. రాజస్థానీ కళాకారులు అడుగు సైజు నుంచి 12 అడుగుల ఎత్తు వరకు గణపయ్య ప్రతిమలను వివిధ ఆకృతుల్లో ఆకట్టుకునేలా సిద్ధం చేశారు. రూ.500 నుంచి రూ.20వేల వరకు సైజును బట్టి విగ్రహాల ప్రతిమల ధరలు పలుకుతున్నాయి.

మండపాలు ముస్తాబు..

ప్రత్యేక సెట్టింగ్‌లు.. విద్యుత్ దీపాలు.. పచ్చదనం కనువిందు చేసేలా పూలకుండీలతో చవితి మండపాలను ముస్తాబు చేస్తున్నారు. పట్టణంలోని హనుమాన్‌నగర్‌లోని శ్రీప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీహనుమాన్ యూత్ ఆధ్వార్యాన 28 సంవత్సరాలుగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా శ్రీప్రసన్న గణపతి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వార్యాన జేవీఆర్ పార్కు ఎదురుగా గల ప్రసన్నగణపతి క్షేత్రంలో 23 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ఇందులో



ప్రసన్నగణపతి క్షేత్రంలో ఏర్పాటు చేయనున్న పదిన్నర అడుగుల మట్టి గణపతి

గంగానది మట్టితో కలకత్తా కళాకారులతో పదిన్నర అడుగుల బొజ్జగణపయ్యను సిద్ధం చేశారు. శ్రీకోదండ రామాలయం ప్రాంగణంలో వాసవీక్లబ్, ఆర్యవైశ్య సంఘాల ఆధ్వార్యాన 14 ఏళ్లుగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. పలు ఉత్సవ కమిటీలు మట్టి ప్రతిమలనే ప్రతిష్ఠించి పూజలు చేస్తున్నాయి. ఇలా పలు ఉత్సవ కమిటీలు అనేక సంవత్సరాలుగా పెద్ద ఎత్తున పలు కాలనీలలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నాయి. వీరితో పాటు పలు ఆలయాలలోనూ గణపతి ఉత్సవాల వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించేలా అధికారులు సైతం చర్యలు తీసుకుంటున్నారు.

విగ్రహాల తయారీపైనే..



మా కుటుంబం అంతా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయక విగ్రహాల తయారీపైనే ఆధారపడి ఉన్నాం. మాకు ఇదే జీవనాధారం. చాలా సంవత్సరాలుగా ఇక్కడే ఉంటున్నాం. రెండేళ్లుగా ముడిసరుకుల ధరలు భారీగా పెరిగాయి. విగ్రహాలు పూర్తి స్థాయిలో అమ్ముడుపోతేనే గిట్టుబాటు అవుతుంది. ఇంకా 115 విగ్రహాలు మిగిలే ఉన్నాయి.

– పూజా భాటీయా, రాజస్థాని కుటుంబం, సత్తుపల్లి

ఉచితంగా మట్టి ప్రతిమలు..



ప్రతిఏటా వాసవీ, ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యాన 1,500 వరకు వినాయక మట్టి ప్రతిమలను వినాయక చవితికి ముందురోజు ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. 14 ఏళ్లుగా ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నాం. విద్యార్థులకు సంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నాం. 10 అడుగుల మట్టి ప్రతిమను ఏర్పాటు చేస్తున్నాం.

– గుండు ఉమామహేశ్వరరావు, వాసవీ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, సత్తుపల్లి

మట్టి విగ్రహాలనే పూజించండి

మధిర/వైరా/సత్తుపల్లిరూరల్/పెనుబల్లి: ప్రతి ఒక్కరూ కాలుష్య రహితమైన మట్టి వినాయకుడి విగ్రహాలనే పూజించాలని భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి, న్యూలిట్టిల్ ఫ్లవర్ కరస్పాండెంట్ పి.భూమేష్‌రావు, సత్తుపల్లి రూరల్ సీఐ సీహెచ్ హనూక్ తెలిపారు. శనివారం భరత్ కిడ్స్ అండ్ టెక్నో స్కూల్లో ఉపాధ్యాయులచే విద్యార్థులకు మట్టి గణపతి ప్రతిమలను తయారు చేయడంలో శిక్షణ ఇచ్చారు. అదే విధంగా వైరాలోని న్యూలిటిల్‌ఫ్లవర్ పాఠశాలలో విద్యార్థులు మట్టి గణనాథులను ప్రదర్శన నిర్వహించారు. సత్తుపల్లిలో సింగరేణి యాజమాన్యం సరఫరా చేసిన గణేష్ ప్రతిమలను అధికారులు కిష్టారం ఓసీలోని ఉద్యోగులకు పంపిణీ చేశారు. పెనుబల్లి లక్ష్యా టాలెంట్ విద్యార్థులు తయారు చేసిన మట్టి వినాయకుడి విగ్రహాలను సీఐ హనూక్ మండల ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలల్లో రవీందర్ రెడ్డి, స్రవంతి, విజయ భాస్కర్, కరస్పాండెంట్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ సుమన్, ప్రిన్సిపాల్ షాజీమాథ్యూ, ఏఓ నరసింహారావు, గోపికిషోర్, సేఫ్టీ ఆఫీసర్ విక్రంబాబు, సూర్యప్రకాష్, కృష్ణప్రసాద్, జగదీష్, టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ మురళీకృష్ణ, ఎంఈఓ సీహెచ్ వెంకటేశ్వర్లు, లక్ష్యా స్కూల్ ప్రిన్సిపాల్ ఈశ్వర్ పాల్గొన్నారు.



సత్తుపల్లిరూరల్: కార్మికులకు వినాయక మట్టి ప్రతిమలను అందజేస్తున్న సింగరేణి యాజమాన్యం

ఎస్సీ వర్గీకరణపై మౌనం వీడాలి

మధిర/బోనకల్/సత్తుపల్లిరూరల్: అన్ని రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణపై మౌనం వీడాలని మహాజన సంఘర్షణ సమితి (ఎమ్మెస్పీ) మండల అధ్యక్షుడు దస్తగిరి, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ సత్తుపల్లి ఇన్‌చార్జ్ ఈదయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులు మందా అశోక్ మాదిగ, చిలకా నాగరాజు లు తెలిపారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్ష శనివారం సత్తుపల్లిలో 8వ, మధిర, బోనకల్‌లో 6వ రోజుకు చేరుకుంది. ఈ నిరాహార దీక్షను వారు ప్రారంభించి మాట్లాడుతూ.. పార్లమెంటు సమావేశంలో ఎస్సీల వర్గీకరణ బిల్లును ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోట హనుమంతరావు మాదిగ, రాయబారపు దేవదాసు మాదిగ, కనకపుడి శ్రీను మాదిగ, వేల్పుల పవన్ కళ్యాణ్, తడకమళ్ళ పుల్లయ్య, మంగయ్య, పల్లెపోగు ప్రసాద్, స్వామి, శ్రీనివాసరావు, లక్ష్మణ్, అర్జున్, ముత్తారావు, అశోక్, నాగేశ్వరరావు, రాంబాబు, శశి, ఎమ్మార్పీఎస్ నాయకులు మందా ప్రకాశ్‌రావు మాదిగ, వెంకటరత్నం మాదిగ, ప్రభాకర్, చిన్న సైదులు, గంగాధర్ పాల్గొన్నారు.



మధిర: ఎమ్మార్పీఎస్ నిరాహార దీక్షను ప్రారంభిస్తున్న దస్తగిరి

క్రీడలతోనే మానసికోల్లాసం

సత్తుపల్లిరూరల్: క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోని సదాశివునిపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మండల స్థాయి క్రీడా పోటీలను ఆయనతో పాటుగా ఆత్మకమిటీ చైర్మన్ వాసు, సర్పంచ్ సరస్వతీలు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజయ్‌కుమార్, వైస్ సర్పంచ్ వెంకటేశ్వరరావు, దామోదర్‌రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ముగిసిన క్రీడా పోటీలు..

ఎర్రుపాలెం: మండలంలోని మామునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు శనివారంతో ముగిశాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎంపీపీ దేవరకొండ శిరీష, జెడ్పీటీసీ శీలం కవిత, ఎంఈఓ ప్రభాకర్‌లు బహుమతులు అందించారు. కార్యక్రమంలో క్రీడల పోటీల కన్వీనర్, హెచ్‌ఎం జగదీష్, భూమయ్య, ఆర్గనైజ్ సెక్రెటరీ జమలయ్య, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పించాలి

ముదిగొండ: గ్రామాల్లో రైతులకు, ప్రజలకు పొలాల్లో గట్లపై నాటేందుకు ఎన్ఆర్‌జీఈఎస్ ద్వారా అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శులకు ఏపీడీ వెంకటరాజు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధిహామీ సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ అశోక్‌కుమార్, ఎంపీఓ సూర్యనారాయణ, ఏపీఓ రంగనాయకమ్మ, ఈసీ విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

వైరా: వినాయక నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు గణపతి మండపాల ఏర్పాటులో నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని ఏసీపీ ఎం.ఏ రహమాన్ హెచ్చరించారు. వైరా పోలీస్ స్టేషన్‌లో శనివారం వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు అనుమతి కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండపాలలో విద్యుత్ అనుమతి తీసుకోవడంతో పాటు ఎటువంటి అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. వైరా, మధిర సీఐలు ఎస్. సాగర్, జె. వసంతకుమార్, వైరా, తల్లాడ, కొణిజర్ల ఎస్సైలు మేడా ప్రసాద్, సురేష్, శంకర్ పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం

కల్లూరురూరల్: కల్లూరులోని వివిధ సమస్యలపై ప్రజా ప్రతినిధులు అధికారులను నిలదీశారు. శనివారం జరిగిన కల్లూరు మండల ప్రజాపరిషత్ సమావేశం ఎంపీపీ వీరవెల్లి రఘు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో మిషన్‌భగీరథలో మర్లపాడు గ్రామం వద్ద గోయి తవ్వి రెండు నెలలు అవుతున్నా దానిని పూడ్చలేదని ప్రజాప్రతినిధులు అన్నారు. దీనికి తోడు నీరు సక్రమంగా రాకపోవడంతో పాటు మురికి నీరు వస్తుందన్నారు. వెంటనే ఏఈ స్పందించి వాటిని సరిచేస్తామని తెలిపారు. అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నా.. లబ్ధిదారులకు ఇబ్బందికలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తున్నట్లు సీడీపీఓ కృష్ణకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవికుమార్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఇస్మాయిల్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆరో రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె

సత్తుపల్లిటౌన్/కల్లూరు: సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం ఆరో రోజుకు చేరింది. సత్తుపల్లిలోని స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో చేపట్టిన దీక్షాశిబిరాన్ని జిల్లా విద్యావైద్యాజ్ఞానిక శిక్షణా కేంద్రం కన్వీనర్ బి.రమేష్, సీపీఎం నాయకులు మోరంపూడి పాండు, జాజిరి శ్రీను, రావుల రాజబాబు, సీపీఐ నాయకులు తడికమళ్ల యోబు సంఘీభావం తెలిపారు. అదే విధంగా కల్లూరు మండలంలోని అంగన్‌వాడీల చేపట్టిన సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, రాగమయి దంపతులు సందర్శించి సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ముందుగా అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమల విఠల్‌రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణార్జునరావు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు బానిసకావొద్దు..

మధిర: విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కావొద్దని శ్రీనిధి డిగ్రీ కళాశాల చైర్మన్ అనీల్ కుమార్ నెర్సహా తెలిపారు. కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలను శనివారం మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. సాంస్కతిక కార్యక్రమాల్లో భాగంగా జబర్దస్త్ ప్రవీణ్ అండ్ పైమా టీం విద్యార్థులను అలరించారు. అనంతరం కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అంకసాల సాంబశివరావును శ్రీనిధి కళాశాల గౌరవ డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్యాంప్రసాద్ సన్మానించారు.

ఉన్నత లక్ష్యంతో చదవాలి

తల్లాడ: లక్ష్యం, ప్రణాళికతో చదువుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని మోటివేషన్ స్పీకర్ మహమ్మద్ నవాబ్ పాషా అన్నారు. తల్లాడ బాలభారతి విద్యాలయంలో విద్యాలయ వ్యవస్థాపకుడు కోటగిరి రంగారావు వర్ధంతి సందర్భంగా కోటగిరి ప్రవీణ్ అధ్యక్షతన శనివారం ఇంపాక్ట్ మోటివేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎస్.దామోదరప్రసాద్, ప్రిన్సిపాల్ టి.రామారావు, తాతా బాస్కర్ రావు, నల్లమల పుల్లయ్య, పి.మురళీకృష్ణ, మాధవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

సత్తుపల్లిటౌన్: ఓజోన్ పొరకు చిల్లులు పడే రసాయన కారకాలు పొర పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.వీరన్న వివరించారు. కళాశాలలో శనివారం ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. పర్యావరణం పరిశ్రమల వల్ల కలుషితం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాంబాబు, వినోద్‌కుమార్, శ్రీధర్, బంగారి, మధు, శ్రీనివాసరావు, మాధవి, రవికుమార్, ప్రభావతి, ఆంజనేయులు, సరీన్ పాల్గొన్నారు.

ఆడపడుచులకు అండగా కేసీఆర్

ఏన్కూరు: పేదింటి ఆడపడుచులకు అండగా నిలిచిన నాయకుడు కేసీఆర్ అని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ అన్నారు. శనివారం రైతువేదికలో పలువురి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల కుటుంబాల్లో కళ్యాణలక్ష్మి వెలుగులు నింపిందన్నారు. తెలంగాణ సీఎంని మరళ ప్రజలు ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి, ఎంపీటీసీ కృష్ణవేణి, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వరావు, సురేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో ఎమ్మెల్యే పర్యటన..

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో శనివారం ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఏఎంసీ చైర్మన్ బీడీకే రత్నం, మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, ఎంపీపీ వేల్పుల పావని, నందిగామ మనోహర్, కాపా మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఏన్కూరు: కల్యాణలక్ష్మి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్

విజయభేరి సభకు తరలిరండి



కల్లూరు: సమావేశంలో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్, రాగమయి తదితరులు

కారేపల్లి/పెనుబల్లి/కల్లూరు: హైదరాబాద్‌లో ఆదివారం జరిగే విజయభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాశ్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, కిసాన్‌మోర్చా నాయకుడు శీలం బ్రహ్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్, డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, రాగమయి లు తెలిపారు. శనివారం కారేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, పెనుబల్లిలోని వీయంబంజర్‌లో, కల్లూరులో నిర్వహించిన సన్నాహక సమావేశాల్లో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రజల్లో కాంగ్రెస్‌పై రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందన్నారు. సీడబ్ల్యూసీ సమావేశంలో 5 గ్యారంటీ పథకాల ప్రకటన ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మేదరి టోనీవీరప్రతాప్, ఇమ్మడి తిరుపతిరావు, సురేందర్ మనియార్, పోలగాని శ్రీనివాసరావు, దరావత్ భద్రునాయక్, వాంకుడోత్ గోపాల్, ఓంప్రకాశ్‌బూబ్, బానోత్ హీరాలాల్, గద్దం వెంకటేశ్వరు, గుగులోత్ భీముడు, తాజుద్దీన్, బండారి రాములు యాదవ్, షేట్‌రాం, ఛాయాదేవి, చాంద్‌పాషా, తోటకూరి రాంబాబు, నాగవేణి, నాయకులు శ్రీనివాసరెడ్డి, గూడూరు మాధవరెడ్డి, యలమంచి రమేష్, గుత్ర శ్రీనివాసరావు, వంగా దామోదర్, కర్రి సదానందరావు, పసుమర్తి ఉమామహేశ్వరరావు, పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు ఇజ్జగాని శ్రీలత, మండల ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, బీసీసెల్ అధ్యక్షులు వెంకటకృష్ణ, నర్సిరెడ్డి, సీతారాములు, కృష్ణ, అంజమ్మ, అత్తునూరి రంగారెడ్డి, సంగం రామకృష్ణ, కేవీఆర్, యాకూబ్ అలీ, ఎంపీటీసీ గోపిరెడ్డి, పోట్రు సత్యం, ఎస్‌కే ఉస్మాన్, దారా రంగా, సత్యం బాబు, తురాబలీ, బత్తుల రాము, యనుముల రాము, షేక్ బాజి, భాగం ప్రభాకర్ చౌదరి, దామాల సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

చరిత్రను వక్రీకరిస్తే వినాశనమే

సత్తుపల్లిరూరల్/కొణిజర్ల/వైరారూరల్: కమ్యూనిస్టుల చరిత్రను వక్రీకరిస్తే.. ఎవరికైన వినాశనం తప్పదని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బొంతు రాంబాబు అన్నారు. శనివారం మండలంలోని యాతాలకుంట గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు కొరసా జోగయ్య, కొరసా పెంటమ్మ స్తూపాల వద్ద నివాళులర్పించి పార్టీ జెండా ఆవిష్కరించారు. అదే విధంగా కొణిజర్లలోని సంక్రాంతి రామచంద్రయ్య భవన్‌లో.. సీపీఎం జిల్లా నాయకుడు బొంతు రాంబాబు కొప్పుల కృష్ణయ్యలు తెలంగాణ సాయుధ పోరాట వీరుడు సంక్రాంతి రామచంద్రయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వైరారూరల్ మండలంలోని ఖానాపురంలో సాయుధ పోరాటంలో అమరులైన వేగంటి నారాయణ, జోగయ్య, కుక్క వెంకటేశ్వర్లు స్మారక స్థూపాల వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ.. అమరవీరుల స్ఫూర్తితో తెలంగాణ సాయుధ పోరాట వారసులుగా ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ, వ్య.కా.సా జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, సీపీఐ మండల కార్యదర్శి యోబు, నాయకులు తాళ్లపల్లి కృష్ణ, మోత్కూరి వెంకయ్య, సంక్రాంతి చంద్రశేఖర్, బొంతు సమత, తాళ్లపల్లి విజయ పాల్గొన్నారు.



వైరారూరల్: అమరుల స్మారక స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

వేతనాలు చెల్లించాలి

సత్తుపల్లి: మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యాయుడు నిమ్మటూరి రామకృష్ణ, మండల కార్యదర్శి తెలగారపు రామారావు అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక ఎంపీడీఓ జయరాంకు సమ్మె నోటీస్ అందించారు. మహాదేవిలక్ష్మి, వెంకటలక్ష్మి, జరీనా, శ్యామల, సీత, రహీమున్నీసా, అనసూర్య, నాగమణి, నాగేశ్వరమ్మ పాల్గొన్నారు.

సుధార ఫౌండేషన్ వితరణ

కొణిజర్ల: మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులకు హైదరాబాద్ సుధార ఫౌండేషన్ వారు పలు వస్తువులు వితరణ చేశారు. ఎంపీపీఎస్ హరిజనవాడ తనికెళ్ల, ఎంపీపీఎస్ బస్వాపురం పాఠశాలల విద్యార్థులకు విద్యాభ్యాస వస్తువులు, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల బాలికలకు శానిటరీ నాప్కిన్స్ అందించారు. ఈ సందర్భంగా బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సుధార ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సుజాత రెడ్డి, ప్రధాన కార్యదర్శి కల్యాణి, సభ్యులు, హెచ్‌ఎం రజని, వెంకటేశ్వరరావు, రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

నేత్రదానం

ముదిగొండ: మండలంలోని వల్లాపురానికి చెందిన ఎన్నీడి రాములమ్మ(85) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె నేత్రాలను కుటుంబసభ్యులు ఖమ్మం నేత్రనిధికి దానం చేశారు. నేత్రనిధి ప్రతినిధులు ఆమె నేత్రాలను సేకరించారు.

స్టీల్ గ్లాసులు పంపిణీ

ఎర్రుపాలెం: మండలంలోని రామన్నపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం గ్రామానికి చెందిన స్థానిక సొసైటీ అధ్యక్షుడు శెట్టిపల్లి మదన్‌మోహన్‌రెడ్డి స్టీల్ గ్లాసులు పంపిణీ చేశారు. దాతను స్థానిక సర్పంచ్ కొత్తపల్లి విద్యాసాగర్, ఎమ్మెస్పీ చైర్మన్ కొత్తపల్లి రూతమ్మతో పాటు పలువురు అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం డి.వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి రాము, వార్డు మెంబర్ తల్లపురెడ్డి రామకోటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత


వైరా: వైరాలోని పెన్షనర్స్ భవన్‌లో నివాసం ఉంటున్న ఇద్దరు నిరుపేద మహిళలకు తాటిపూడి ఫీల్డ్ అసిస్టెంట్ మల్లీశ్వరి సహకారంతో వైరా లయన్స్‌క్లబ్ బాధ్యులు బియ్యం అందించారు. పెనుగొండ ఉపేంద్రరావు, నాగేశ్వరరావు, కృష్ణమూర్తి, శ్రీనివాసరావు, దాసు, జనార్ధన్, శంకర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎంపై ఫిర్యాదు

ముదిగొండ: ఏపీఎం చిన్నవెంకటేశ్వర్లు తమను వేధిస్తున్నాడని మండలంలోని వీఓలు డీఆర్‌డీఓ కార్యాలయంలో శనివారం ఫిర్యాదు చేశారు. గతంలో జరిగిన సంఘటనలు దృష్టిలో పెట్టుకుని కక్ష్య సాధింపుగా మాట్లాడుతున్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై ఏపీఎం చిన్నవెంకటేశ్వర్లును సాక్షి వివరణ కోరగా తనను ఎవరిని వేధించలేదని తెలిపారు.

ధరణి పోర్టల్ రద్దు చేయాలి

వైరా/కల్లూరు: ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేసి రైతులకు రూ.లక్ష రుణమాఫీ అమలు చేయాలని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి మేరకు శనివారం బీజేపీ నాయకులు వైరాలోని రింగ్ రోడ్డు సెంటర్‌లో జాతీయ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. అదే విదంగా కల్లూరులోని ఆర్డీఓ కార్యాలయం ఎదురుగా రాస్తారోకో నిర్వహించి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్‌బీమా యోజన పథకాన్ని అమలు చేయడమే కాకుండా ఉద్యోగ నోటిఫికేషన్లు, ఉద్యోగ నియామకాలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కోటేశ్వరరావు, ప్రవీణ్, నాగేశ్వరరావు, బీపీ నాయక్, కృష్ణ రాథోడ్, సుబ్బారావు, పుల్లయ్య, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఈపూరి నాగేశ్వరరావు, నాయకులు భీమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, ఆమనమంచి కృష్ణమోహన్, నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు, కల్లూరు మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు నరసింహారావు, తల్లాడ మండల అధ్యక్షుడు రామారావు, తిరుపతిరావు, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్, రంగారావు తదితరులు పాల్గొన్నారు.



వైరా: రోడ్డుపై బైఠాయించి ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు